॥ "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్సదం" ॥

॥ శ్రీ తొళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – 31.12.2022 ॥

– ॥ గానం ॥ –

॥ శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ – శ్రీ పారుపల్లి శ్రీరంగనాథ్ – శ్రీ జి. నాగేశ్వర నాయుడు బృందం ॥

01. పల్లవి : బ్రహ్మమొక్కటే । పర బ్రహ్మమొక్కటె ।
తందనాన ఆహి । తందనాన పురె । తందనాన భళా । తందనాన ॥
తందనాన ఆహి । తందనాన పురె । తందనాన భళా । తందనాన ॥
॥ తందనాన ॥

02. చరణం :
కందువగు హీనాధికములిందు లేవు । అందరికి శ్రీహరే అంతరాత్మ ।
ఇందులో జంతుకులమింతా ఒకటే । అందరికి శ్రీహరే అంతరాత్మ ॥
॥ తందనాన ॥

03. చరణం :
నిండార రాజు నిద్రించు నిద్రయు ఒకటే । అండనే బంటు నిద్ర అదియు ఒకటే ।
మెండైన బ్రాహ్మణుడు మెట్టు భూమి ఒకటే । ఛండాలుడుండేటి సరిభూమి ఒకటే ॥
॥ తందనాన ॥

04. చరణం :
అనుగు దేవతలకును అల కామసుఖ మొకటే । ఘన కీట పశువులకు కామసుఖము ఒకటే ।
దిన మహోరాత్రములు తెగి ధనాధ్యునకు ఒకటే । వొనర నిరు పేదకును ఒక్కటే అవియు ॥
॥ తందనాన ॥

05. చరణం :
కొరలి శిష్టాన్నములు కొను ఆకలొకటే । తిరుగు దుష్టాన్నములు తిను ఆకలొకటే ।
పరగ దుర్గంధములపై వాయువొకటే । వరుసఁ పరిమళముపై వాయువొక్కటే ॥
॥ తందనాన ॥

06. చరణం :
కడగి ఏనుగు మీద కాయు ఎండొకటే । పుడమి శునకము మీద పొలయు ఎండొకటే ।
కడు పుణ్యులను పాపకర్ములను సరిఁగావ । జడియు శ్రీ వేంకటేశ్వరు నామ మొకటే ॥
॥ తందనాన ॥

- - -